www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 20 జనవరి 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు



విజేతలకు బహుమతులు అందిస్తున్న సుబ్బారావు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేటలో అంబేద్కర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు.వ ందల పరిధిలో ఆరు జట్లు పాల్గొనగా భారత నగర్ జట్టు ప్రథమ, కుసుమవారి పేట ద్వితీయ స్థానాలు దక్కించుకున్నాయి. విజేతలకు నాగాబత్తుల సౌహాల్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నాగాబత్తుల వెంకట సుబ్బారావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అగ్నికేర్ కె.గుణశేఖర్,కె.బాబీ, కె.రవి,కుసుమ విజయ కుమారి, దొమ్మేటి వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

అంబానీ, అదానీలకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం

- పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి
- కార్మిక, కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా నిరసన
- పాల్గొన్న సిఐటియు, వ్యవసాయ, కార్మిక, కౌలు రైతు సంఘం నాయకులు



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఎంఎల్‌సి ఐవి, ప్రజా సంఘాల నాయకులు తదితరులు

ప్రజాశక్తి-అమలాపురం

అంబానీ, అదానీలకు దేశ సంపదను మోడి ప్రభుత్వం దోచిపెడుతోందని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు విమర్శించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు కౌలురైతు సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం అంబానీ, అదానీలకు దేశ సంపదను కట్టబెట్టడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రంలో అంగన్‌వాడీల సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం చేస్తుందని తక్షణం వీరు సమస్యలు పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చొరవ చూపాలని అన్నారు. విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇదే నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కడాన్ని కులం పేరుతో, మతం పేరుతో దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా కార్యదర్శులు కె.కృష్ణవేణి, జి.దుర్గాప్రసాద్, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను తక్షణం రద్దు చేయాలని, కనీస వేతనాన్ని అమలు చేయాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ప్రయివేటీకరణ విధానాలు విడనాడాలని, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలని, అంగన్‌వాడీల సమ్మెను విరమింప చేయాలని, ఎస్మా చట్టాన్ని ఎత్తివేయాలనీ డిమాండ్ చేశారు. పరిశ్రమలు నెలకొల్పాలని ఉపాధి హామీ చట్టానికి 200 రోజులు పనులు, రూ.600 వేతనం ఇవ్వాలని, కౌలు రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో డ్రైనేజ్ వ్యవస్థని ఆధునికీకరణ చేయాలని, మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తక్షణం అందించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పలువురు నాయకులు అన్నారు. అదానీ, అంబానీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను కారు చౌకగా కట్టబెడుతుందని సిఐటియు వ్యవసాయ, కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పి.అమూల్య, కె.బేబీ గంగారత్నం, ఇసుక పట్ల మంగాదేవి, తాడి శ్రీరామ్ మూర్తి, పర్వతాలు, జి.దైవకృప, విజయ, రత్నకుమారి, తోమ్మంద్రు గోపి, కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్సు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుగుణంగా పార్లమెంట్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు నిర్వహణ కొరకు ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్సు శుక్లా తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లు డిఆర్‌ఒలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రకారం ఈ నెల 22న తుది జాబితా ప్రచురణకు సన్నద్ధత చర్యలు తదితర అంశాల్లో పురోగతి పై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు వచ్చిన పలు సందేహాలను సిఇఒ ముఖేష్ కుమార్ మీనా నివృత్తి చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మరణించిన ఓటర్లు 24,109 మంది ఉన్నారని, శాశ్వతంగా వలస వెళ్లిన వారు 11,344 మందిని గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉన్న 1644 పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కై సిబ్బంది నియమించామన్నారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సిబ్బంది నియమించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు సెక్షన్ అధికారులు బాబ్జీ, పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

22న రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటర్ల తుది జాబితా



వివిధరాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024పై రి వెరిఫికేషన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోందనిని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా అన్నారు. ఈ నెల 22న తుది జాబితాను రాజకీయ పార్టీలు ప్రతినిధులకు అందిస్తామని ఆయన రాజకీయ పార్టీలు ప్రతిని ధులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధు లతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి సంక్షిప్త సవరణ లోని పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలను ఎన్నికల కమిషన్ వారి ద్వారాఈ నెల 22న తుది ప్రచురణ అయి వస్తుందని అప్పుడే రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆ యొక్క జాబితాలను స్వయంగా కలెక్టరేట్ నందు అందిస్తామన్నారు. . తుది ప్రచురణ ముగిసిన తదుపరి కూడా ఓటర్ గా నమోదు చేసుకుని అవకాశం ఉన్నదని అయితే ఇప్పుడు ప్రచురింపబడిన జాబితాలో వారి పేర్లు ఉండవని సప్లమెంటరీగా జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. వారు కూడా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు అవకాశం ఉందన్నారు కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు, వైసిపి తరపున సంసాని నాని, భారతీయ జనతా పార్టీ తరపున దూలం రాజేష్, సిపిఎం తరపున కారెం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని డిమాండ్

యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోరుబాట

ప్రజాశక్తి-అమలాపురం

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలన్న డిమాండ్ యుటి ఎఫ్ దశల వారి పోరాటం సాగిస్తోంది. యుటిఎఫ్ పోరుబాట కొనసాగింపుగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శుక్రవారం అన్ని తాలూకా కేంద్రాల్లోనూ వినూత్న కార్యక్రమాలు నిర్వహించింది. ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా అమలాపురం తాలూకా కేంద్రంలో యుటిఎఫ్ హోమ్ నుంచి బైక్ ర్యాలీగా గడియార స్తంభం సెంటర్ మీదుగా మండల రెవెన్యూ కార్యాలయం కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ



కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ ర్యాలీ

కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పెంకె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శిలు మురుగేశ్వరరావు, చంద్రకళ, పెన్నాడ శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి పలువురు దాతలు శుక్రవారం విరాళాలు అందజేశారు. కొయ్యలగూడెం మండలం బయ్యనగుడెం నాటకసాల వెంకటరాజు, సత్యవతి దంపతులు రూ.60,116, విశాఖకు చెందిన టి. శేషు కుమార్, శ్రీ లక్ష్మి దంపతులు రూ.25 వేలు, ఆలమూరు మండలం మూలస్థానం గ్రామానికి చెందిన యుఎల్ఎన్ఎమ్. వెంకట సూర్య ప్రకాష్ రూ.21,720 విరాళాలను ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ ముదునూరి సత్యనారాయణరాజులకు అందజేశారు

ఇవిఎంల పై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రెడ్డిపల్లి గ్రామ సచివాలయం వద్ద ప్రజలకు ఇవిఎంలపై అవగాహన కల్పించి ఓటు ఎలా వేయాలో మెషిన్ ద్వారా వేయించి శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్, ఆర్ఐ బాల సరస్వతి, విఆర్ఒ గంధం దొరబాబు, సచివాలయ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

భారత్ జోడో యాత్రకు అనూహ్యస్పందన

ప్రజాశక్తి-మండపేట

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు అనూహ్యస్పందన లభిస్తోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అన్నారు. స్థానిక ఏడిద రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన వెంటనే ఎపికి ప్రత్యేక హోదా ఇస్తుందన్నారు. బిజెపి, జనసేన, టిడిపి వైసిపిలను ప్రజలు నమ్మేస్థితి లేదని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పాడిశెట్టి సత్యనారాయణ, కార్యదర్శి కొడవళ్ల వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్

ప్రజాశక్తి -మామిడికుదురు

రాబోయే ఎన్నికల్లో జిల్లాలో మాదిగలకు టిక్కెట్ కేటాయించి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఎమ్ఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి నేదునూరి రాజేష్ మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మామిడికుదురు లో శుక్రవారం ఆయన మాట్లాడు తూ జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంటు స్థానం ఎస్ సిలకు కేటాయించి నప్పటికీ మాదిగలను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నాయని మండిపడ్డారు. మాదిగల పట్ల చిత్తశుద్ధి లేని రాజకీయ పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

వినతిపత్రాలు.. సంతకాల సేకరణతో నిరసన



రామచంద్రపురంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీల నిరసన

డిమాండ్ల సాధన కోసం గత 39 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల కొనసాగుతోంది. శుక్రవారం జిల్లాలో అంగన్‌వాడీలు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు వినతిపత్రాలు అందజేసి, సంతాకాలు సేకరించి నిరసన తెలిపారు. ఎంఎల్‌సి ఐవి, ప్రజాసంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని శుక్రవారం పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు

39వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో ఎంఎల్‌సి ఐవి పాల్గొని సంతకం చేశారు. ఈ సందర్భంగా ఐవి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి తదితరులు పాల్గొని అంగన్‌వాడీల మద్దతు తెలిపారు. ఈ సమ్మె శిబిరంలో విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప, బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.**మండపేట** స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సమ్మె చేస్తున్న ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో మండపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడిలు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగబద్ధమైన హక్కులు మహిళలకు కల్పించడంలో ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం విఫలమైందని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ మండిపడ్డారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్సులు జయలక్ష్మి, దుర్గా మల్లేశ్వరీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని దుర్గా ప్రసాద్ సందర్శించి సంఘీభావం తెలిపారు. తో కలిసి ప్రభుత్వం అంగన్ వాడీల సమస్యలు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి అంగన్‌వాడీల పరిష్కరించాలని వినతి పత్రం ద్వారా మొర పెట్టుకున్నారు.అనంతరం నిరవధిక రిలే నిరాహార దీక్ష చేపట్టనున్న అంగన్ వాడీలకు పూలమాలలు వేసి మద్దతు తెలుపుతూ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. నిరసనలో తలుపులమ్మ, ధనలక్ష్మి, కె.వెంకట లక్ష్మి, విజయ రత్న కుమారి, సత్యవతి, భవాని, అరుణ కుమారి, రమాదేవీలతో పాటు అధిక సంఖ్యలో అంగన్‌వాడీలు మరియు సహాయకులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మామిడికుదురు అంగన్‌వాడీలు శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేచి నిరసన తెలిపారు. అంగన్ వాడీల సమస్య లపై ప్రభుత్వానికి నిర్లక్ష్య ధోరణి తగదన్నారు. **రామచంద్రపురం** తమ సమ్మె లో భాగంగా అంగన్‌వాడీ వర్కర్లు పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ధర్నా నిర్వహించారు.. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల హామీలు ఇచ్చిన జీతాలు పెంపుదల అమలు చేయాలని అంగన్‌వాడీలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం, కె.గంగవరం మండలాల నుంచి సుమారు 400 మంది అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.**కొత్తపేట** ముప్పై తొమ్మిది రోజులు పాటు ఉద్యమంలో పాల్గొని గుండెపోటుతో మృతి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త శాంతి కుమారికి జోహార్లు అంటూ కొత్తపేటలో అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిరసన శిబిరం లో రాష్ట్ర సంఘం సిఐటీయూ పిలుపుమేరకు అంగన్‌వాడీలు తమ డిమాండ్లు నెరవేర్చా లని నినాదాలు చేశారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పి.వెంకటలక్ష్మి, కె.సూర్య కళ, ఇందిరా రాణి తది తరులు మాట్లాడుతూ తమపై ఎస్మా చట్టం ప్రవేశ పెట్టడం షాకోజ్ నోటీసులు అందించడం దారుణమని అన్నారు ఆత్రేయపురానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త శాంతి కుమార్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నియోజకవర్గంలోని నాలుగు మండలాల అంగన్‌వాడీలు ఉద్యమంలో పాల్గొన్నారు.



అమలాపురంలో అంగన్‌వాడీలకు మద్దతుగా సంతకం చేస్తున్న పాల్గొన్న ఎంఎల్‌సి ఐవి, పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు



మామిడికుదురులో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నిరసన



కొత్తపేటలో అంగన్‌వాడీల నిరసన



ముమ్మిడివరంలో అంగన్‌వాడీల నిరసన



మండపేట దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

కార్టూ'నిజం'



అంతర్వేది కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక దివ్య తిరు కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఫిబ్రవరి 16 నుండి 25 వరకు విజయవంతంగా నిర్వహించాలని ఉత్సవ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉత్సవ ముందస్తు ఏర్పాట్లపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి వార్షిక దివ్య తిరు కల్యాణ మహోత్సవాలు వైభవంగా ఫిబ్రవరి 16 నుండి 25 వరకు విజయవంతంగా నిర్వహించాలని ఉత్సవ కమిటీ సభ్యులను ఆదేశించారు. ఫిబ్రవరి 19వ తేదీ అర్ధరాత్రి 12:29నిమిషాలకు స్వామివారి కళ్యాణం 20న ఎధ్యాహ్నం స్వామివారి రథోత్సవం, 24న ఉదయం స్వామివారి చక్రస్నానం, 25న సాయంత్రం స్వామివారి తెప్పోత్స వం కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు కల్యాణోత్సవానికి వచ్చే అవకాశం ఉందని కోనసీమ జాతరగా అంతర్వేది ఉత్సవాలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంద న్నారు. ఆర్‌డిఒ ఉత్సవాలకు అవసరమైన పాసులను జారీ చేయాలన్నారు. దేవాల యం పునర్నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.8 కోట్లు కేటా యించి ందన్నారు. ఈ ఉత్సవాల సమయంలో మద్యంషాపులు మాంసం దుకాణాలు పూర్తిగా మూసి వేయాలన్నారు. ఆర్‌టిసి భక్తుల సౌకర్యార్థం ఆయా రూట్లో బస్సులు నడపాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సిహెచ్.సత్తిబాబు, ఆర్‌డిఒ జి.కేశ వర్ధన్ రెడ్డి. డిపిఒ కృష్ణకుమారి, దేవాలయ ధర్మా దాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్య నారాయణ, డిప్యూటీ కమిషనర్ విజయ రాజు, సహాయ డిప్యూటీ కమిషనర్ పిఎస్ విడి.ప్రసాద్, డిఇఒ ఎం.కమల కుమారి, ఆర్‌టిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ కొలువులు సాధించిన 'మోడరన్' విద్యార్థులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఇటీవల జరిగిన ఎస్ఐ పరీక్షలలో తొలి ప్రయత్నం లోనే ఇద్దరు విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని మోడరన్ విద్యాసంస్థల చైర్మన్ లయన్ జీవి రావు తెలిపారు. మోడరన్ లో చదువుకున్న మేడిశెట్టి లక్ష్మి సత్యవతి, కారుమూరి సూర్యవంశీలను లయిన్ జివి.రావు శుక్రవారం అభినందిం చారు. రావు మాట్లాడుతూ తొలి ప్రయత్నంలోనే ఎస్ఐలుగా సెలెక్ట్ అయిన సత్య, సూర్యవంశీ ఇద్దరు మోడరన్ విద్యాసంస్థలలో చదవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మోడరన్ అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి మాట్లాడుతూ మోడరన్ హైస్కూల్ వార్షికోత్సవానికి సత్య, సూర్యవంశీ ఇద్దరూ ఇన్స్పైరింగ్ జేమ్స్‌గా హాజరయి ప్రస్తుత విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతారని పేర్కొన్నారు. ఎస్ఐగా ఎంపికైన సత్య మాట్లాడుతూ తాను హైస్కూల్, ఇంటర్ కూడా మోడరన్ విద్యాసంస్థల్లో చదివానని అన్నారు. మరో విజేత సూర్య వంశీ మాట్లాడుతూ తాను కూడా మోడరన్ హైస్కూల్ నందు స్పేస్ ప్రోగ్రామ్ చదివానని, తన విజయానికి మోడరన్ విద్యాసంస్థల స్ఫూర్తి మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సత్యవతి, వంశీలను అభినందిస్తున్న జివి.రావు

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

ప్రజాశక్తి మండపేట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కార్యదర్శు లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు శుక్రవారం ప్రారంభించారు. ప్రత్యేక శిక్షణ పొందిన గ్రేడ్-1 పంచాయతీ కార్య దర్శులు వివిఆర్‌కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఆదేశిస్తే పోటీకి సిద్ధం

మాజీ ఎంఎల్ఎ జగదీశ్వరి

ప్రజాశక్తి-అమలాపురం

టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశిస్తే అమలాపురం అసెంబ్లీ నుంచి పోటి చేసేందుకు సిద్ధంగా వున్నానని మాజీ ఎంఎల్ఎ చిల్లా జగదీశ్వరి ప్రకటించారు అమలాపురం తన స్వగృహంలోని శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. . మహిళాగా తనకు ఈ అవకాశం టిడిపి అధిష్టానం ఇస్తుందని భావిస్తున్నానని అన్నారు. మాజీ ఎంఎల్ఏగా ప్రజలకు సేవలు చేస్తూ పార్టీని గ్రామాల్లో బలోపేతానికి తన వంతు కృషి చేశానన్నారు. ఇప్పటికే తమ నాయకుడు చంద్రబాబు ను కలిసి పలుమార్లు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించమని కోరానన్నారు. అందుకు చంద్రబాబు సుముఖంగా వున్నారని అన్నారు. అమలాపురం నియోజకవర్గంతో తమ కుటుంబానికి ఎంతో ఆదరణ ఉందన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ జగదీశ్వరి

చిల్లా పురుషోత్తం మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతి వనాన్ని పది ఎకరాల్లో చంద్రబాబు నిర్మిస్తానని అన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. అయితే సిఎం జగన్ అంబేద్కర్ స్మృతి వనాన్ని నిర్మిచడం ఆనందమే అన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో దళితులను ఏ విధంగా ఇబ్బంది పెట్టారో చరిత్ర చెబుతోందన్నారు. తన భార్యకు గాని, తనకు గాని టిడిపి టిక్కెట్ ఆశిస్తున్నామని పురుషోత్తం తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు


నేలకొరిగిన సిసి కెమెరాల స్తంభం

సిసి కెమేరాల స్తంభాన్ని ఢీకొట్టిన ట్రైలర్ వాహనం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట - కాకినాడ రోడ్డులోని అచ్చంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో సిసి కెమెరాల స్తంభాన్ని ఒక ప్రైవేట్ సంస్థకు చెందిన ట్రైలర్ వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ స్తంభానికి ఉన్న సిసి కెమెరాలు ధ్వంసమయ్యాయి. శుక్రవారం తెల్లవారు జామున పెద్దాపురం వైపు నుంచి కాకినాడ వైపు వెళుతున్న లారీ ట్రైలర్ వాహనం డ్రైవర్ నిద్ర మత్తులో సిసి కెమెరాల యూనిట్‌ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో డ్రైవర్ కేబిన్ నుంచి కింద పడిపోగా అతని చేతికి గాయమైంది. అతనిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.

రెస్టారెంట్లపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

నిబంధనలకు విరుద్ధంగా ఆహార పదార్థాలు విక్రయించే రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిరీజనల్ విజిలెన్స్ ఇన్‌ఛార్జి ఎస్‌పి ఎ.సురేష్ బాబు హెచ్చరించారు. గురువారం రాజానగరం మండలంలోని పలు రెస్టారెంట్లు, ఫుడ్ సెంటర్లపై విజిలెన్స్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులతో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ జగన్నాథపురం గ్రామంలోని ఫుడ్ పిరమిడ్‌ను తనిఖీ చేసి కేసును నమోదు చేశామన్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ కోర్టులో విచారణ జరుగుతుందని తెలపారు. ఈ తనిఖీల్లో డిఎస్‌పి ముత్యాలు నాయుడు, శ్రీనివాసరెడ్డి, నాగ వెంకట రాజు, లక్ష్మీనారాయణ, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, షబ్బీర్, జగన్నాధరెడ్డి, జీవానందం పాల్గొన్నారు.

20 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎస్ఇబి స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ కెవి.స్వామి తెలిపారు. ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. ఈ దాడుల్లో భాగంగా పెద్దాపురం స్టేషన్ పరిధిలో తప్పించుకు తిరుగుతున్న ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్ర కృష్ణ పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తుల అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండలంలో ఇద్దరు వ్యక్తుల అదృశ్యంపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు శుక్రవారం ముమ్మిడివరం పోలీసులు తెలిపారు. మండలంలోని అన్నంపల్లి గ్రామానికి చెందిన లంక సాయమ్మ మతి స్థిమితం లేని వృద్ధురాలు గత బుధవారం రాత్రి నుంచి కనిపించక పోవడంతో కుమార్తె అయినవిల్లి దేవి ఫిర్యాదు మేరకు, అలాగే గేదెల్లంక గ్రామానికి చెందిన లొల్ల వీర వెంకట భావన రుషి(34) గురువారం నుంచి కనపడకపోవడంతో తండ్రి కృపావరం ఫిర్యాదు మేరకు స్టేషన్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి-ధవళేశ్వరం

గోదావరిలోకి దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడబోయిన మహిళను పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కాపాడారు. కడియం మండలానికి చెందిన గోళ్ల ఆది లక్ష్మి కుటుంబ సమస్యలతో మనస్తాపం చెంది బ్యారేజ్ మీద నుంచి దూకి చనిపోదామని ధవళేశ్వరం బ్రిడ్జి వద్దుకు వెళ్లింది. విషయం తెలుసుకున్న ఆమె బంధువులు 112కు కాల్ చేశారు. ఎస్‌పి పి.జగదీష్ ఆదేశాలతో ధవళేశ్వరం సిఐ కె.మంగాదేవి వెంటనే స్పందించి పోలీసులు సిబ్బందిని హుటాహుటిన పంపించారు. వారు ఆమెను గుర్తించి ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకు వచ్చారు. బంధువులకు సమాచారం అందించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

రబీకి నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్

ప్రజాశక్తి-అమలాపురం

వ్యవసాయ, జలవనరులు, డ్రైనేజీ విభాగాలు సమన్వయంతో ప్రస్తుత రబీ సాగుకు నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గత డిసెంబర్ మాసంలో మండలి సభ్యులు తీర్మానించిన అంశాలపై తీసుకొన్న చర్యలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు మండలి సభ్యులు మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో రైతుల సమస్యల పట్ల ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ సమస్యలపై అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ చర్చించారు. ఆయా సమస్యలు పరిష్కారానికై సంబంధిత అధికా రులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపాదనలు ఏ దశలో ఉన్నది ఆమె అధికారులను అడిగి తెలుసుకుని సంబంధిత ఉన్నత స్థాయి అధికారులకు సమస్యలు నివేదించి త్వరగా అనుమతులు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఉపాధి అనుసంధానంతో పంట కాలువలో పూడికలుతీతకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు అదేవిధంగా సాగునీటి వినియోగాన్ని గరిష్టతరం చేసే విధంగా షట్టర్ గేట్ల లీకేజీలను అరికట్టాలని ఆమె ఆదేశించారు. రబీ సాగుకు నీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా డ్రైనేజీలలో క్రాస్ బండ్లు వేయడం వంటి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో పాటు ఫిబ్రవరి 5 నుంచి వారాబంధి విధానంలో సాగునీరు విడుదల చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 1, 02,701 విస్తీర్ణంలో రబీ సాగు చేపట్టడం జరిగిందన్నారు. మండలి సభ్యులు రమేష్ పలు రైతాంగ సమస్యలను వివిధ డ్రైనేజీల సమస్యలను అధికారులు దష్టికి తెచ్చారు. రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరు రామారావు మాట్లాడుతూ దాన్యం సేకరణ ప్రక్రియను ఖరీఫ్ సీజన్లో జెసి వారి స్వీయ పర్యవేక్షణలో చక్కటి సమన్వ యంతో పూర్తి చేయడం జరిగిందన్నారు. గత ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణలో పాల్గొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి పెండింగ్ వేతనాలు జిల్లా పౌరసరఫరాలు జిల్లా సహకార శాఖ సమన్వయంతో చెల్లించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మోటూరు సాయి, వ్యవసాయ శాఖ అధికారులు కాకి నాగేశ్వరరావు, వెంకట రామారావు,ఎల్ డి ఎం కే శ్యాంబాబు మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఎస్.నుపూర్ అజయ్

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిన వైసిపి శ్రేణులు

విజయవాడలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణకు శుక్రవారం జిల్లా నుంచి వైసిపి శ్రేణులు తరలి వెళ్లారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆలమూరు విజయవాడలోజరిగే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఆలమూరు మండలం నుంచి వైసిపి శ్రేణులు కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గి రెడ్డి సమకూర్చిన వివిధ బస్సుల్లో తరలివెళ్లారు. సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, వైసిపి నేత ఉండ్రాజపు చిన్న, ఎంపిడిఒ జాన్ లింకన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి వెళ్లే వాళ్లకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణానికి అన్ని వసతులు కల్పించారు.


చెముడులంక వద్ద బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న నేతలు

మండపేట విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని సిఎం జగన్ ఆవిష్కరించనున్న నేపథ్యంలో మండపేట పట్టణ, మండలంలోని ఏడిద గ్రామం నుంచినాయకులు తరలివెళ్లారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడు నూక దుర్గారాణి, ఏడిద గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీధర్ బాబు తదితరులు జండా ఊపి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ వైసిపి అధ్యక్షులు పలివెల సుధాకర్, ఎంపిటిసి సభ్యుడు తాతపూడి ఉషా రాజేష్, పార్టీ నాయకులు తదితరులు తరలి వెళ్లారు. **రామచంద్రపురం** విజయవాడలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి ఎస్‌సి, బిసి ప్రతినిధులు ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు. నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ జెండా ఊపి బస్సుల్లో ప్రతినిధులను తరలించారు. కార్యక్రమంలో పెట్టా శ్రీనివాసు, మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, శ్రీధర్ దండంగి చిన్నారావు, కె.గంగవరం మండలం, కాజులూరు మండలం, రామచంద్రపురం మండలం, టౌన్ వైసిపి శ్రేణులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం.** అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తరలి వెళ్ళి వారికోసం మండలానికి కేటాయించిన మూడు బస్ లను స్థానిక ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయం వద్ద ముమ్మిడివరం జె.ఎంపిడిఒ రాంబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనాలలో 108 మంది అంబేద్కరైట్స్ తరలి వెళ్ళారు.


రామచంద్రపురంలో జెండా ఊపి బస్సు ప్రారంభిస్తున్న సూర్య ప్రకాష్

రా కదలి రా సభకు తరలి రావాలని పిలుపు

టిడిపి ఆధ్వర్యంలో ఈనెల 20న శనివారం మండపేటలో పార్టీ అధినేత నారా చంద్రబాబు పాల్గొనే రా కదలి రా సభకు పార్టీ శ్రేణులు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అయినవిల్లి టిడిపి అధినేత చంద్రబాబు ఈనెల 20న మండపేట నియోజకవర్గానికి రానున్న సందర్భంగా జిల్లా ప్రజలంతా తరలి రావలని ఆ పార్టీ అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి కోరారు. టిడిపి-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి, సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పి.గన్నవరం నియోజకవర్గం, అయినవిల్లి మండల నాయకులతో శుక్రవారం సమావేశమై ఆయన సభ ఏర్పాట్ల పై చర్చించారు. మండపేట ఐటిఐ కళాశాల సమీపంలోని మైదానంలో ఈనెల 20న మధ్యాహ్నం 2 గంటలకు సభ జరగనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్, జనసేన నాయకులు మద్దా చంటి బాబు, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** శనివారం మండపేటలో జరుగుతున్న రా కదలిరా సభకు కొత్తపేట నియోజకవర్గం నుంచి టిడిపి శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు ఆ మేరకు మండపేట వెళ్లుటకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కంఠం శెట్టి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు గుబ్బల మూర్తి తెలిపారు. **మామిడికుదురు** మండపేటలో ఈ నెల 20న జరిగే రా కదలి రా బహిరంగసభ ను విజయవంతం చేయాలని మాజీ జెడ్‌పి ఛైర్మన్ నామన రాంబాబు పలుపిచ్చురు పాశర్లపూడిలో టిడిపి, జనసేన మండలశాఖ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, జె.శ్రీనివాసరాజా ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తల సమీక్ష సమావేశం జరిగింది. జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తల రా కదలిరా సభను జయప్రదం చేయాలన్నారు.


అయినవిల్లి జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న హరీష్

చంద్రబాబు పర్యటన ఇలా

మండపేట రా కదలిరా కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు శనివారం మండపేట వస్తున్నారు. శనివారం ఉదయం 9.35 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి విమానంలో విశాఖపట్నంలోని అరకు విలేజ్‌కు చేరుకుని పబ్లిక్ మీటింగ్లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3.05 గంటలకు మండపేట బైపాస్ రోడ్డుకు హెలిపాడ్ ద్వారా చేరుకుంటారు. అక్కడ నుంచి ఆల మూరు రోడ్డుకు చేరుకుని బహిరంగ సభలో పాల్గొం టా రు.అనంతరం రాజమహేంద్రవరం మీదుగా బేగంపేట చేరుకుంటారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు


ఆలమూరు మండలం మూలస్థానం జెడ్‌పి పాఠశాల్లో అప్పటి గురువులతో పూర్వ విద్యార్థులు

జిల్లాలో పలుచోట్ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు శుక్రవారం ఘనంగా జరిగాయి.

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆలమూరు మండలంలోని మూలస్థానం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 2007-08 టెన్త్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. మిత్రుల్లో ఇన్నేళ్ల తర్వాత కుటుంబ సభ్యులతో వచ్చి ఆ'పాత' మధురాలను పంచుకున్నారు. తమను తాము పరిచయం చేసుకుంటూ తరగతి గదుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. శాలువాలు, పూలదండలు, కానుకులతో తమ గురువులను సత్కరించారు. పూర్వ విద్యార్థుల కలయిక కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా ప్రజాహిత కార్యక్రమాలకు ఒకరికొకరు సహకరించుకునే విధంగా చేయూతనివ్వాలని పూర్వ విద్యార్థులు అన్నారు. ఎవ్వరికీ ఎలాంటి అవసరం వచ్చినా అందరం కలిసి భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తోట సతీష్, కంచుమర్తి సురేష్, ముచ్చర్ల రాజు, గుండు బోగుల ప్రసాద్, దేవరపూడి నాగేశ్వరరావు, తోట సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** మండలంలో శివకోటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో1982-83 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన తెలగ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఆప్పటి టెన్త్ స్కూల్ టాపర్స్ మేడిచర్ల రామారావు, మేడిచర్ల సత్యనారాయణ లను, అప్పటి బ్యాచ్ లో మొదటిగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన బర్రె సత్యనారాయణ మరియు మాథ్స్ టీచర్ చిట్టావఝల సుబ్రహ్మణ్యం, సోషల్ టీచర్ అడబాల జగన్నాథరావు, తెలుగు టీచర్ (అప్పటి రాష్ట్ర బెస్ట్ టీచర్ అవార్డ్ గ్రహీత) స్వర్గీయ కంపెళ్ళ సబ్బాయుడు కుమార్తె కంపెళ్ల బాలా త్రిపుర సుందరీలను సత్కరించారు.కమిటీ సభ్యులు బి.రాచయ్య, బాలాజీ వేమ, కేసరి సత్య, చెళ్లబోయిన సూర్య చంద్ర రావు, అనిశెట్టి వరలక్ష్మి పాల్గొన్నారు. తమ తోటి పూర్వపు విద్యార్థుల పిల్లలైనా ఆర్థిక కారణాలతో చదివించే స్థాయి లేకపోతే, వారిని దత్తత తీసుకొని చదివించే బాధ్యత తీసుకున్నట్లు కమిటీ నిర్ణయం తీసుకుంది. **మండపేట** స్థానిక ప్రభుత్వ పాఠశాల్లో 1984-85లో టెన్త్ చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కాపు కల్యాణ మండపంలో శుక్రవారం జరిగింది. వివిధ రంగాలలో వివిధ ప్రాంతాలలో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఉత్సాహంగా గడిపారు. ప్రతి సంవత్సరం కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానం చేసుకున్నారు. కార్యక్రమంలో వాడ్రేవు శ్రీనివాస్, యేలేటి వెంకటేశ్వరరావు, కర్రి వెంకటరమణ, దూలం నాగు తదితరులు పాల్గొన్నారు.


రాజోలు మండలం శివకోడులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


మండపేటలో పూర్వ విద్యార్థులు


పరీక్షల నిర్వహణ పరిశీలిస్తున్న డివైఇఒ సత్యనారాయణ

ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా డివైఇఒ యస్‌వివి.సత్యనారాయణ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళశాల్లో జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణ, కళాశాల్లోని ప్రతి తరగతి గదిని పరిశీలించారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారు జయీభవ 50 రోజుల కార్యక్రమాన్నిప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి అధ్యాపకుడు కొంతమంది విద్యార్థులను దత్తత తీసుకుని చదివించే విధానంలో భాగంగా విద్యార్థులకు సంబంధించి రాబోవు పరీక్షల్లో మంచి మార్కులు సాదించడానికి అధ్యాపకులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఆలాగే పబ్లిక్ పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున ప్లాన్ చేసుకొని చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత శాతం సాధించాలని కళాశాలకు మంచి పేరు తేవాలని, హాజరు శాతం, పెంచుకోవాలని, కళాశాలకు రాని విద్యార్థుల తల్లి దండ్రులకు దూరవాణి ద్వారా మాట్లాడి కళాశాలకు విద్యార్థులు వచ్చే విధంగా చేయాలని సుచించారు . కళాశాల్లో నాడు - నేడు పనులను కూడా పరిశీలించారు.కళాశాల ప్రిన్సిపల్ పి. గోపాలకృష్ణ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ భేటీ

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్-2024 రూప కల్పనలో భాగంగా జిల్లాలో జరుగుతున్న వివిధ కార్యకలాపాలు, ఫారం 6, 7, 8 లకు పరిష్కారాలు, ఎన్నికల సంఘం మార్గదర్శ కాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కతికా శుక్లా మాట్లాడుతూ ఈ నెల 22న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ ఓటర్ల జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని 1,637 పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన కనీస సౌకర్యాలైనా విద్యుత్, ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంప్ నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఇవిఎం ద్వారా ఓటు హక్కు వినియోగంపై ప్రత్యేక కేంద్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ డిఆర్ఒ కె.శ్రీరమణి, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు (వైసిపి), పెద్దిరెడ్డి రవికిరణ్ (బిజెపి), గదులు సాయి బాబా(టిడిపి), సబ్బారపు అప్పారావు (బిఎస్‌పి), మోర్త రాజశేఖర్ (సిపిఎం), నరాల శివ (ఆప్,) కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పిండి సాయిబాబా విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం


నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు తదితరులు

అమలాపురం జనసేన పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు పిండి సాయిబాబా 61వ జయంతిని శుక్రవారం ఆయన అభిమానులు అమలాపురం చెన్న మల్లేశ్వర కళాపరిషత్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన సాయిబాబా విగ్రహాన్ని స్థానిక మహిళలు చేతులు ఆవిష్కరించారు. కార్యక్రమానికి పార్టీలకతీతంగా నాయకులు, ప్రజలు హాజరై సాయిబాబా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జనసేన అమలాపురం ఇంఛార్జి శెట్టిబత్తుల రాజబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పలువురు మాట్లాడారు. పిండి సాయి బాబా సేవలు ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటాయన్నారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలతో పాటు యువకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నాని రాజు, ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, టిడిపి కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, వైసిపి కౌన్సిలర్ కట్టోజు సన్నాయి దాసు, జనసేన కౌన్సిలర్లు గండి స్వామి హారిక, తిక్కా సరస్వతి ప్రసాద్, గొలకోటి విజయలక్ష్మి వాసు, స్థానికవార్డు ప్రజలు పాల్గొన్నారు.

నాగులచెరువుకు బస్సు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

నాగుల చెరువు గ్రామానికి ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ వాసంశెట్టి సత్యనారాయణ అధికారులు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూగ్రామానికి రహదారి సౌకర్యం ఉన్న శివారు ప్రాంతం కావడంతో ఆర్‌టిసి అధికారులు ఇప్పటి వరకు బస్సు సౌకర్యం కల్పించలేదన్నారు. గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు చదువుల నిమిత్తంవెళ్లే వారు బస్సు సౌకర్యం లేక పలు అవస్థలు పడుతున్నారన్నారు. గతంలో ఇదే సమస్యను అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికి ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి నాగులచెరువుకు బస్సు సౌకర్యం కల్పించి ప్రయాణికులు, అవస్థలు తొలగించాలని సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

జొన్నాడలో ఘనంగా వేమన జయంతి

ప్రజాశక్తి -ఆలమూరు


పాల్గొన్న రెడ్డి సంఘం నేతలు తదితరులు

జొన్నాడ గ్రామంలో శుక్రవారం వేమన జయంతి వేడుకలను రెడ్డి సంఘం సభ్యులు నిర్వహించారు. ముందుగా యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమన పద్యం ఒకటైనా రాని తెలుగువారు ఉండరని, తెలుగు జాతి ఉన్నంతకాలం వేమన పద్యాలు ప్రజల నాలుకలపై నిలిచే ఉంటాయన్నారు. వేమన తెలుగు సాహిత్యానికి ఒక కొండగుర్తుగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో వేమన రెడ్డి సంఘం నేతలు తాడి తమ్మిరెడ్డి, మేడపాటి రామారెడ్డి, తాడి శ్రీనివాస్ రెడ్డి, సత్తి శ్రీనివాస్ రెడ్డి, ద్వారంపూడి అప్పారెడ్డి, ద్వారంపూడి దొరబాబు, సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

356 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి-కొత్తపేట


వైద్యసేవలు అందిస్తున్న సిబ్బంది

బిళ్ళకురు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామ సర్పంచ్ నెల్లి లక్ష్మీపతిరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుడుపూడి శ్రీనివాసరావు పంచాయతీ సెక్రెటరీ మంగిపూడి శ్రీరామ చంద్ర మూర్తి ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో 356 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు డిజిటల్ అసిస్టెంట్ సతీష్ తెలి పారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ ఎ.శివ, జనరల్ సర్జన్ సం తోష్, గైనకాలజిస్ట్ వై.జయంతి పాల్గొని తమ వైద్య సేవలు అందించారు. అవస రమైన వారికి షుగర్ టెస్ట్‌లు, రక్త, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు అందించారు. కార్యక్రమాన్ని ఎంపిడిఒ ఇ.మహేశ్వర రావు పర్యవేక్షిం చారు. కార్యక్రమంలో ఎంఅండ్ హెచ్‌పి హరిణి, ఎఎన్ఎం బి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

యానాం వార్తలు

మాజీ స్పీకర్ కామిశెట్టికి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం


నివాళులర్పిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి

పుదుచ్చేరి మాజీ స్పీకర్ కామిశెట్టి పరశు రామ వరప్రసాదరావు నాయుడు వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిప్మర్ ఆసుపత్రి సమీపంలో ఇందిరా గాంధీ పార్క్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా ది యానం తెలగా(కాపు) అభ్యుదయ సంఘ సభ్యులు నల్లా వెంకన్న, చెక్కల అరుణ్‌కుమార్, బండా బత్తుల ప్రసాద్, కామిశెట్టి కుటుంబ సభ్యులు, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి రఘునాయిగం, పిడబ్ల్యూడి ఎఇ నాగరాజు, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

23న జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి - యానాం

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పరీక్షాపే చర్చ కార్యక్రమంలో భాగంగా ఈనెల 23న స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ టివిఎస్ ప్రకాశరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో యానంలో 9 నుంచి 12వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులు ఐదుగురికి మించకుండా పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించి పరీక్షలను ఇష్టంగా రాయాలని సంకల్పంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీకి అవసరమైన సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఇందులో 'పరీక్షలను పండగలా జరుపుకుందాం', 'పరీక్షలకు ఆందోళనతో కాదు', 'యోధుల్లా వెళ్దాం', 'టెక్నాలజీతో చదువు మరింత సులభం', 'చంద్రయాన్' అనే నాలుగు అంశాల్లో ఏదైనా ఒక విషయ నేపథ్యంతో విద్యార్థులు సృజనాత్మక చిత్రలేఖన చేయవలసి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9849778512 నెంబరును సంప్రదించాలని కోరారు.

నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశానికి నేడు ప్రవేశ పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపల్ ఆర్.కమలం తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 37 కేంద్రాల్లో జరిగే ఈ ప్రవేశ పరీక్షకు 8506 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. కాకినాడ జిల్లాలో 15, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 15, తూర్పు గోదావరి జిల్లాలో 7 కేంద్రాల్లో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందన్నారు.